# ది గాంధి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., No. H. 948

ప్రధాన కార్యాలయం : మ్యూజియం రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2.
ఫోన్ : 0866 - 2433379, 2436365

## మహాజనసభ మీటింగు నోటీసు

('ఎ' తరగతి సభ్యులకు మాత్రమే)

ది గాంధి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి. **No. H.948** మ్యూజియం రోడ్డు, గవర్నరు పేట, విజయవాడ వారి మహాజనసభ సమావేశము ది. **22-06-2025, ఆదివారం, ఉ॥గం॥ 10-30 ని॥లకు అమ్మ కళ్యాణ మండపం, మొగల్‌రాజపురం, విజయవాడ-10** నందు ఈ దిగువ ఉదహరించిన అంశములను చర్చించుటకు ఏర్పాటు చేయడమైనది. కావున ఈ బ్యాంకు 'ఎ' తరగతి సభ్యత్వం గల సభ్యులందరు మహాజన సభలో పాల్గొని సభను జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది.

### చర్చనీయాంశములు :

1) 2024-25వ సంవత్సరమునకు పరిపాలన నివేదికను ఆమోదించుట.
2) 2024-25వ సంవత్సరమునకు M/s. Garee & Co., ఛార్టర్డ్ ఎకౌంటెంట్ వారిచే ఇవ్వబడిన ఆడిట్ సర్టిఫికెట్, ఆడిట్ రిపోర్టును ఆమోదించుట.
3) 2024-25వ సంవత్సరమునకు ఆమోదించిన బడ్జెట్ కంటె అయిన అదనపు ఖర్చును ఆమోదించుట.
4) 2024-25వ సంవత్సరమునకు వచ్చిన నికర లాభములను, బ్యాంకు నిబంధనల ప్రకారం పంపిణీ చేయుట.
5) 2026-27వ సంవత్సరమునకు తయారుచేసిన అంచనా బడ్జెట్‌ను ఆమోదించుట.
6) పాలకవర్గ సభ్యులచే మంజూరు చేయబడిన సభ్యత్వములను, వాపసు చేయబడిన షేరుధనములు ఆమోదించుట.
7) పాలకవర్గ సభ్యులచే మంజూరు చేయబడిన సభ్యుల ఋణములను ఆమోదించుట.
8) వాయిదా మీరిన బకాయిదారుల జాబితాను సమీక్షించుట.
9) 2025-26 ఆర్థిక సం॥నకు బ్యాంకు ఖాతాలను, లావాదేవీలను ఆడిట్ చేయుటకు గాను Statutory Auditor ను నియమించుట మరియు వారి ఫీజును నిర్ణయించుట.
10) నూతన శాఖలో వ్యాపార కార్యకలాపములు నిర్వహించుటకు సిబ్బంది అవసరముగు చున్నారు. అందు నిమిత్తము అదనపు సిబ్బంది నియామకం చేపట్టవలసియున్నది. కావున నూతన శాఖల ప్రారంభ నేపథ్యంలో అవసరమైన సిబ్బంది సంఖ్యాబలముపై తగు నిర్ణయం గావించుట.
11) పటమట శాఖ మరియు పరిపాలనా భవనమునకు అనువైన స్థలము గురించి పరిశీలించగా శ్రీ గణపతి సచ్చిదానంద అవధూత పీఠ ట్రస్టు వారి పటమటలోని స్థలమును అమ్ముచున్నారని తెలిసినందున ఆ స్థలము పటమట శాఖ మరియు పరిపాలనా భవనమునకు అనువైనదిగా భావించి దాని కొనుగోలు నిమిత్తం వారితో సంప్రదింపులు జరుపగా వారు 1441.21/2 చ.గ. స్థలమును రూ.10 కోట్లకు అమ్మడానికి సుముఖతను తెలిపినారు. కావున దీనిపై సభ్యుల తగు ఆమోదం గురించి.
12) ఛైర్మన్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడు ఇతర విషయములు

విజయవాడ, తేది : 02-06-2025

**ఎమ్.బి. పద్మిని**, CEO — **వేమూరి వెంకట్రావు (చిన్ని)**, ఛైర్మన్

గమనిక : 1. సభ్యులు తమ యొక్క (తాజా) ఫోన్ నెంబర్ ను సంబందిత బ్రాంచి నందు తెలియ పరచగలరు.
2. సభ్యులు తమ యొక్క గుర్తింపు కార్డులతో మహాజన సభకు హాజరు కావలసినదిగా కోరటమైనది.
3. బ్యాంకు 97వ వార్షిక పరిపాలనా నివేదిక, మరియు సమావేశం ఎజండా అంశముల కొరకు బ్యాంకు శాఖలను లేదా www.gandhicub.com ను సందర్శించగలరు.